కూల్‌కూల్‌గా ధర్మశ్రీ ఎన్నికల ప్రచారం

- అడుగడుగునా ఘన స్వాగతం
- చోడవరం పట్టణంలో ఓటర్ల నుంచి విశేష స్పందన
- ఉపాధి కూలీలకు అండగా ఉంటామన్న విప్


వెలమ వీధిలో కాకా హోటల్‌లో దోసెలు వేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ధర్మశ్రీ


ఎన్నికల ప్రచారంలో విప్ ధర్మశ్రీకి మద్దతుగా మహిళల నినాదాలు

ఒక పక్క ఎండలు మండిపోతుంటే, మరో పక్క వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఎన్నికల ప్రచారం కూల్ కూల్‌గా సాగుతోంది. ఎక్కడికెళ్లినా జన నీరాజనం పలుకుతుండటంతో రెట్టించిన ఉత్సాహంతో తన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ ధర్మశ్రీ ముందుకు సాగుతుండగా, అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు.

చోడవరం: అభిమానుల కోలాహలం మధ్య బుధవారం చోడవరం పట్టణం వెలమవీధి, తామర చెరువు వీధి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్ష్మమ్మ ఆలయంలో పూజలు చేసి మూడో రోజు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పట్టణంలో అన్ని వార్డులకు చెందిన ముఖ్య నాయకులతోపాటు కార్యకర్తలంతా తరలి రావడంతో వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేళతాళాల మధ్య ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ ఐదేళ్లలో చేసిన సంక్షేమంతోపాటు అభివృద్ధిని వివరించారు. టీడీపీ మోసపూరిత హామీలను ఎండగట్టారు. ఈ క్రమంలో ధర్మశ్రీకి మహిళలు హారతులతో నీరాజనం పలికారు. జై జగన్...జై ధర్మశ్రీ అంటూ పార్టీ కార్యకర్తలు, మహిళలు నినాదాలు చేశారు. వెలమవీధిలో ఓ కాకా హోటల్ యజమానితో మాట్లాడుతూ దోసెలు వేసి ఆకట్టుకున్నారు. అనంతరం తామర చెరువు వద్ద మండుటెండలో పని చేస్తున్న వేతనదారులను పలకరించారు. మజ్జిగ ప్యాకెట్లు పంచిపెట్టి వారి దాహం తీర్చారు. మండువేసవిలో కూల్‌కూల్‌గా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు ఇచ్చి ఆదుకున్నారని, మరలా ఆయన్ను సీఎం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, పంచాయతీ ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గ శ్యామల, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, వార్డు మెంబరు గూనూరు రాజు, పట్టణ అధ్యక్షురాలు యర్రా దేవి, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి అల్లాడ భవానీ, మండల యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గూనూరు శంకరరావు ట్రస్టు బోర్డు చైర్మన్ గూనూరు సత్తిబాబు, అన్నపూర్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే గణేష్‌కు పాస్టర్ల దీవెనలు


ఎమ్మెల్యే గణేష్‌ను సత్కరిస్తున్న పాస్టర్లు

నర్సీపట్నం: విజయీభవ అంటూ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను పాస్టర్లు దీవించారు. అమలాపురంలో నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. క్రైస్తవులు, పాస్టర్లు దేవుని స్తుతి గీతాలతో ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సినీ దర్శకుడు తన అన్నయ్య పూరీజగన్నాథ్, తమ్ముడు సాయిరాం, తాను పెద్దబొడ్డేపల్లిలోని ఆర్సీఎం స్కూల్‌లో విద్యనభ్యసించామన్నారు. దేవుని సన్నిధికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభువు తప్పనిసరిగా విజయం అందిస్తారని పాస్టర్లు దీవించారు. ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, సర్పంచ్ శ్రీనులను పాస్టర్లు సత్కరించారు. దైవజనులంతా మీ వెంటే నడుస్తామన్నారు.

టీడీపీవి మోసపూరిత హామీలు


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాంబాబు

బుచ్చెయ్యపేట: ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ దొండా రాంబాబు తెలిపారు. బుధవారం పొట్టిదొరపాలెం చెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను ఆయన కలిశారు. కూలీల సంఖ్య, కూలి రేటు, పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత టీడీపీ పాలనలో నీరు - చెట్టు పథకంతో చెరువు పనుల్లో లక్షలాది రూపాయలు దోచుకున్నారని, రైతు, డ్వాక్రా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. టీడీపీ నాయకుల మాయమాటలకు నమ్మకుండా వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.

వలస కూలీలకు వైద్య సేవలు


తైపురంలో వలస కూలీల ఆరోగ్య వివరాలు నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది

బుచ్చెయ్యపేట: పొట్ట కూటి కోసం ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీలకు తురకలపూడి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు శిరీషారాణి తమ సిబ్బందితో వైద్య సేవలందించారు. బుధవారం తైపురం, చిట్టియ్యపాలెం, రాజాం పరిసర ప్రాంతాల్లో పలు ఇటుకల బట్టీల వద్ద వలస కూలీలు పనులు చేసుకుంటున్నారు. వేసవి ఎండలో వడదెబ్బ తగలకుండా తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అక్కడ కూలీల పిల్లలకు, గర్భిణులకు, వృద్ధులకు వైద్య సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ సాంబశివరావు, సిబ్బంది నాయుడు, లక్ష్మి పాల్గొన్నారు.

విస్తృతంగా పోలీసుల సోదాలు


కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఈబీ పోలీసులు

గొలుగొండ: స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో(ఎస్ఈబీ) పరిధిలోని గొలుగొండ, నాతవరం మండలాల్లో బుధవారం ఎస్ఐ రఫీమ్ ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. సారా తయారీ కేంద్రాలు, అమ్మకాలు చేసే కిరాణా, టిఫిన్ సెంటర్ల వద్ద తనిఖీలు చేశారు. ఇప్పటి వరకు గొలుగొండ పరిధిలో 39 బెల్టుషాపులపైనా, 18 సారా అమ్మకం, తయారుదారులపైనా కేసులు నమోదు చేశామన్నారు. 29 ప్రాంతాల్లో సారా తయారీకి ఉపయోగించే పులుపు ధ్వంసం చేశామని, ఇందులో 29 కేసులు నమోదు చేశామని తెలిపారు.

నాగరాజు మృతి పార్టీకి తీరని లోటు


నాగరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజారామ్, రామధర్మజ

మాడుగుల: మాజీ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఇందుకూరి నాగరాజు మృతి పార్టీకి తీరని లోటని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ అన్నారు. బుధవారం సత్యవరంలో నాగరాజు చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. పార్టీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఎం. కోడూరు, జేడీపేట సర్పంచ్‌లు గొల్లవిల్లి సంజీవరావు, కొసిరెడ్డి కృష్ణమూర్తి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు కోరుకొండ చెల్లంనాయుడు, బొడ్డపు భాస్కరరావు, గొల్లవిల్లి రాజేష్, శానాపతి గంగాధర్, కె. రాము శ్రీనాథు జగ్గారావు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు


ఎంపీడీవో చంద్రరావు

మాకవరపాలెం: తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎంపీడీవో చంద్రరావు బుధవారం తెలిపారు. మండలంలోని 31 పంచాయతీల పరిధిలో మరమ్మతులకు గురైన బోర్లు, పథకాలను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు క్రాష్ ప్రోగ్రాం ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. ఈ వేసవిలో ఏ ఒక్క గ్రామంలోనూ ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకుండా చూస్తామన్నారు. ప్రతి కూలీకి వంద రోజులు ఉపాధి పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించామన్నారు.

మాడుగులలో మూడోసారి విజయం తథ్యం

- వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ


కె.కోటపాడులో ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధను సన్మానిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్, తదితరులు


ముత్యాల నాయుడు, అనురాధలను సత్కరిస్తున్న మాడుగుల మండల నాయకులు

కె.కోటపాడు: సార్వత్రిక ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి మాడుగులలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. బుధవారం కె.కోటపాడులో ఆమెకు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు అనురాధకు దుశ్శాలువా వేసి సన్మానించారు. అనంతరం అనురాధ మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి బూడి ముత్యాలనాయుడును మంచి మెజారిటీతో పార్టీ కార్యకర్తలు గెలిపించుకున్నారన్నారు. అదే విధంగా అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా తన తండ్రిని, అసెంబ్లీ అభ్యర్థిగా తననూ గెలిపించాలని కోరారు. మరలా జగన్ సీఎం కావడం ఖాయమన్నారు. అనకాపల్లి పార్లమెంట్, మాడుగుల అసెంబ్లీ స్థానాలకు ప్రతిపక్ష పార్టీలు నాన్ లోకల్ అభ్యర్థులను బరిలో దింపాయని, వీరితో స్థానికులకు ఏం మేలు కలుగుతుందని ప్రశ్నించారు. వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బండారు ముత్యాలనాయుడు, తర్రా శేషు, వంటాకు అప్పాజి, చీపురపల్లి అచ్చిబాబు, బోశం కృష్ణారావు, ద్వారపూడి శ్రీను, కన్నూరు మహాలక్ష్మి నాయుడు, ఆకుల సాయి ప్రసాద్, సందీప్, బొడ్డు తాతయ్యబాబు, ఆదిరెడ్డి రామునాయుడు, భూమిరెడ్డి దేముళ్లు, లెక్కల పైడంనాయుడు, గంతకర్ల సతీష్, లెక్కల శంకరరావు, పైల కోటేశ్వరరావు, రొంగలి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాడుగుల: అనకాపల్లి ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధలను తారువలో కలిసి మాడుగుల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, ఎం. కోడూరు, వీరవల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు గొల్లవిల్లి రాజేష్, కోరుకొండ చెల్లంనాయుడు, పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, తదితరులు వారిని సన్మానించారు.

ఘనంగా సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్ట


విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

మాడుగుల రూరల్: తాటిపర్తిలో సీతారామాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. అనంతరం వేద పండితులు పలు పూజా కార్యక్రమాలను నిర్వాహకులు చందక ప్రసాదు రమణమ్మ దంపతులతో చేయించారు. ఆలయ శిఖరంపై పసిడి కలశాన్ని స్థాపించారు.

సభలు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరి


దేవరాపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్వో సత్యవాణి

దేవరాపల్లి: ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని మాడుగుల ఆర్వో జి.వి. సత్యవాణి తెలిపారు. బుధవారం దేవరాపల్లిలో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ జి. లక్ష్మీనారాయణతో కలిసి ఆమె పరిశీలించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు 48 గంటల ముందు మాడుగుల ఆర్వో కార్యాలయం లేదా సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

భవన నిర్మాణ కార్మికుల వినతి

దేవరాపల్లి: భవన నిర్మాణాలకు ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, రీ సర్వే డీటీకి వినతి పత్రం అందజేశారు. ఇసుక సరఫరా చేయకపోవడంతో భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయని, కూలి పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులు నమ్మి నాగరాజు, సబ్బవరపు మాలిబాబు, డి. ఈశ్వరరావు, దేముళ్లు, గోవిందు, అప్పారావు, రాము పాల్గొన్నారు.

దొండపూడి ఫారెస్ట్ ఠాణా వద్ద విస్తృత తనిఖీలు


వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ అప్పలనాయుడు


వాహన తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

రావికమతం: దొండపూడి ఫారెస్ట్ ఠాణా వద్ద కొత్తకోట పోలీసులు వాహనాల తనిఖీలను విస్తృతం చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో బుధవారం ఒక్క రోజే 120 వాహనాలను తనిఖీ చేశామని సీఐ ఎల్.అప్పలనాయుడు తెలిపారు.

చోడవరం రూరల్: వెంకన్నపాలెం జంక్షన్‌లో చోడవరం పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. ఎన్నికలలో డబ్బు, ఇతర తాయిలాలను ఓటర్లకు పంచి ప్రలోభాలకు గురి చేసే వీలున్నందున చోడవరం మీదుగా విశాఖ, అనకాపల్లి , దేవరాపల్లి వంటి ప్రాంతాలకు రాకపోకలు చేసే వాహనాలను తనిఖీ చేపట్టారు.

మండల స్థాయి అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే..

మాడుగుల రూరల్: వైఎస్సార్‌సీపీ మండల స్థాయి అనుబంధ విభాగాలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. మండలానికి సంబంధించి అన్ని అనుబంధ కమిటీలకు అధ్యక్షులు నియమించారు. మండల బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా ఆడారి నూక గణేష్, ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా కాళ్ల రాజుబాబు, ఎస్టీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా గణుతూరి వరహ వెంకట శ్రీహరి పడాల్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా దొండా నాగమణి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా పోతమూడి సురేంద్రకుమార్, మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షుడిగా షేక్ అహ్మద్ ఉన్నీసా, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా శోలం రమేష్, ప్రచార విభాగం అధ్యక్షుడిగా గూడెపు హరికృష్ణ, రైతు విభాగం అధ్యక్షుడిగా పల్లె రామునాయుడు, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా పల్లె ఏసుబాబు, సేవాదళ్ కమిటీ అధ్యక్షుడిగా యడ్ల హేమంత్ కుమార్, వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షుడిగా కొట్ని శ్రీరామూర్తి, యువజన విభాగం అధ్యక్షుడిగా కలిమి గోపాల్, మండల దివ్యాంగుల విభాగం కమిటీ అధ్యక్షుడిగా బత్తుల సత్యారావు నియమితులయ్యారు.

ముషిడిపల్లి టీడీపీ నాయకుడు వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన మతల సూరిబాబుతో అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి ముత్యాలనాయుడు

- ఆహ్వానించిన అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: ముషిడిపల్లి టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ మతల సూరిబాబు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు బుధవారం తారువలో వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితుడినై చేరానన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న బూడి నాయకత్వాన్ని మరింత బలపరచాలని స్వచ్ఛందంగా పార్టీలో చేరానని సూరిబాబు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, నాయకులు మతల మధుసూదనరావు, బొడ్డు అప్పారావు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటేస్తే సంక్షేమం దూరం


ఎమ్మెల్యే గణేష్‌కు హారతులు పడుతున్న మహిళలు

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓటేస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిలిచిపోతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హెచ్చరించారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా అమలాపురంలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు పూల వర్షం కురిపించి, హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పి విస్మరించారని ధ్వజమెత్తారు. చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోవద్దని కోరారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి చేశామన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఐదేళ్ల పాటు ప్రజా సేవకు దూరంగా ఉండి ఇప్పుడు అధికారం కోసం ప్రజల్లోకి వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. అందుకు ఐదేళ్ల సీఎం జగనన్న పాలనే నిదర్శమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ టీడీపీ మరింత బలహీన పడుతోందన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు..

అమలాపురం, మెట్టపాలెం నుంచి టీడీపీకి చెందిన పి.ప్రసాద్, పైల గంగునాయుడు, పైల లోవ, మాకిరెడ్డి రాంబాబుతోపాటు మరో ఆరు కుటుంబాలు ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. చేరికలతో వైఎస్సార్‌సీపీకి మరింత బలం చేకూరిందన్నారు. తాజా ఎన్నికల్లో కష్టపడి పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, సర్పంచ్ శెట్టి శ్రీను, పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ తాతబాబు, ఎంపీటీసీ బోశం వెంకటేష్, సచివాలయాల కన్వీనర్ శానాపతి వెంకటరత్నం, నాయకులు సుర్ల శేఖర్, పార్టీ మండల యూత్ నాయకులు దన్నిన నానాజీ, బూత్ కన్వీనర్ రామచంద్ర పాల్గొన్నారు.

నేడు మల్లవరంలో..

మాకవరపాలెం: ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లవరంలో గురువారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ గడపగడపకూ కార్యక్రమం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే గణేష్

ప్రశాంతంగా 'పది' పరీక్షలు


మాడుగుల రూరల్: కె.జె.పురం పరీక్ష కేంద్రం నుంచి పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు


రావికమతం కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

మాడుగుల రూరల్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో సోషల్ పరీక్షకు రెగ్యులర్, సప్లిమెంటరీ కలిపి 764 మందికిగాను 750 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవోలు పాండురంగారావు, దేముడమ్మ తెలిపారు.

రోలుగుంట: స్థానిక హైస్కూలు కేంద్రంలో 221 మందికిగాను 216 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో జాన్ ప్రసాదు తెలిపారు.

దేవరాపల్లి: మండలంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్ష రాసిన అనంతరం తెనుగుబూడి గురుకుల విద్యార్థులు దేవరాపల్లి కేంద్రం నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులో వెళ్తూ సందడి చేశారు.

రావికమతం: మండల వ్యాప్తంగా ఐదు పరీక్ష కేంద్రాల్లో 911 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన అనంతరం కేంద్రాల నుంచి బయటకు వచ్చి కేరింతలు కొట్టారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం


రోలుగుంటలో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు


కె.కోటపాడు: ర్యాలీలో కార్యకర్తలు, పీవో మంగతాయారు

నాతవరం: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ పీవో గౌరీ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులతో కమిటీ ఏర్పాటు చేశారన్నారు. పంచాయతీలోనూ కమిటీలు ఉన్నాయన్నారు. గ్రామ సచివాలయాల పోలీసులు బాల్య వివాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం తహసీల్దార్ ఎస్.రమేష్‌కుమార్, ఎంపీడీవో జాగరపు రాంబాబు మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కె.కోటపాడు: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ పీవో మంగతాయారు తెలిపారు. బేటి బచావో...బేటి పడావోలో భాగంగా కె.కోటపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి ఆమె అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

రోలుగుంట: స్థానిక పీహెచ్‌సీ నుంచి ఆర్అండ్‌బీ రోడ్డు మీదుగా హనుమాన్ గుడి వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలు చేయొద్దని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలని నినాదాలు చేశారు. రావికమతం ఐసీడీఎస్ పీవో సుధారాణి, వైద్యాధికారి ధనలక్ష్మి మాట్లాడుదారు. సూపర్‌వైజర్లు రమ్య, హైమావతి పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయండి


సిబ్బందికి సూచనలు చేస్తున్న మూర్తి

నాతవరం: వేసవి దృష్టిలో పెట్టుకుని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ విస్తరణాధికారి ఎన్.వి.ఎస్.మూర్తి తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యాన్ని మించి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఎంపీడీవో జాగరపు రాంబాబు, ఉపాధి ఏపీవో చిన్నారావు పాల్గొన్నారు.